

కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
ఆదివారం, 15, నవంబర్ 2026

ప్రీమెచ్యూర్ శిశువులకూ ఉజ్వల భవిష్యత్తు

అంకుర హాస్పిటల్స్, ఐఎంఏ, ఆయు, ఐఏపీ ఆధ్వర్యంలో 5కే రన్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నెలలు నిండకముందే జన్మించినంత మాత్రాన చిన్నారుల భవిష్యత్తు ముగిసిపోయినట్లు కాదని, సరైన వైద్య సంరక్షణ, పోషకాహారం, తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ ఉంటే వారు కూడా ఆరోగ్యంగా ఎదిగి సాధారణ పిల్లల్లా అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉందని అంకురా ఆసుపత్రి అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ చల్లగుళ్ల రాకేష్, ఐఏపీ రాష్ట్ర బాధ్యులు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా.కూరపాటి ప్రదీప్‌కుమార్, ఐఎంఏ కార్యదర్శి డా.ఎం.కోటేశ్వరరావు, పిల్లల వైద్య నిపుణులు డా.సాయి భార్గవ అన్నారు. ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మంలో అంకురా హాస్పిటల్, ఆయు ఫౌండేషన్, ఐఎంఏ, ఐఏపీ సంయుక్తంగా 5కే వాక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లగుళ్ల రాకేష్, డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రీమెచ్యూర్ శిశువులకు పుట్టిన వెంటనే ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అవసరమన్నారు. వారికి ఉన్న సమస్యలను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలన్నారు. ప్రీమెచ్యూర్ శిశువుల్లో దాగి ఉన్న సామర్థ్యాన్ని చాటిచెప్పడం, వారికి అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సదుపాయాలపై ప్రజలకు వివరించడమే 5 వాక్ ప్రధాన ఉద్దేశమ న్నారు. గర్భంలో శిశువు ఎదుగుదలకు ప్రతి వారం



ఎంతో కీలక మన్నారు. ముందుగానే జన్మించిన పిల్లల్లో కొన్ని అవయవాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందకపోవచ్చన్నారు. ఆధునిక వైద్యరంగంలో అందుబాటులోకి వచ్చిన ఎన్ఐసీయూ సేవలు ఇలాంటి చిన్నారుల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు తెలిపారు. డబ్ల్యూహెచ్ఓ, యునిసెఫ్ తాజా ప్రపంచ అంచనాల ప్రకారం భారత్‌లో ఏడాదికి సుమారు 30.2 లక్షల మంది శిశువులు నెలలు నిండకముందే జన్మిస్తున్నారని, ఈ నేపథ్యంలోనే ప్రీమెచ్యూర్ శిశువుల ఆరోగ్యం, వారికి అవసరమైన ప్రత్యేక వైద్య సదుపాయాలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. ప్రీమెచ్యూర్ శిశువుల సంరక్షణలో వైద్యులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమన్నారు. అంకురా హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్‌రావు వున్నం మాట్లాడుతూ.. ప్రీమెచ్యూర్ జననాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజారోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రీమెచ్యూర్ శిశువుల పట్ల సమాజంలో అనేక అపోహలు, అపార్థాలు ఉన్నాయన్నారు. ప్రీమెచ్యూర్ జననాలను కేవలం వైద్యపరమైన అంశంగా కాకుండా కుటుంబాలు, సమాజం కలిసి ఎదుర్కోవాల్సిన బాధ్యతగా చూడాలని సూచిం చారు. గర్భిణులకు సరైన వైద్య పరీక్షలు, ముందస్తు ప్రసవం సంకేతాలను గుర్తించి సకాలంలో ఆస్పత్రికి చేరుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశాలు మెరుగుపడతాయన్నారు. చిన్నారుల ఎదుగుదలను ఇతర పిల్లలతో పోల్చి ఆందోళన చెందకుండా, వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. కుటుంబాలకు మానసిక ధైర్యం, అవగాహన కల్పించడం కూడా వైద్య వ్యవస్థ బాధ్యతగా భావిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో డా.శ్వేత, డా.కూరపాటి ప్రీతి, డా.కల్పన, డా.జాకీర్, డా.హుమ, డా.అనూహ్య, ఐఎంఏ, ఈ అవగాహన వాక్‌లో ఐఎంఏ, వాకర్స్ అసోసియేషన్, తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్, అంకురా హాస్పిటల్ సిబ్బంది మరియు నర్సింగ్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వాక్‌కు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మేనేజ్‌మెంట్ తరపున రామారావు, రమేష్, అన్వేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్, లకారం వాకర్స్, ఐఎంఏ, ఐఏపీ, ఫాగ్సీ, సిబ్బంది పాల్గొన్నారు.



సేవకు సత్కారం

డా.జీవీ సేవలకు ముగ్దుడైన రాష్ట్ర గవర్నర్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నిస్వార్థపు సేవకు నిజమైన గౌరవం దక్కింది..ఎవరెటు పోతే నాకెందుకులే అనుకునే నేటి రోజుల్లో ఒక పవిత్రమైన లక్ష్యంతో సమాజం బాగుండాలి..అందులో నేనుండాలి..అనుకునే వారు చాలా అరుదుగానే ఉంటారు. వారిలో డా.గోంగూర వెంకటేశ్వర్లు (డా.జీవీ) మొదటి వరుసలో నిలుస్తారు. ప్రపంచాన్ని కబళిస్తున్న పారాక్వాట్ గడ్డిమందును నిషేధించాలని వంద గ్రామాల్లో ప్రజలను జాగరూకులను చేయడం, ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం. డ్రగ్స్‌నుండి యువతను కాపాడుకుందాం.. ఎలాంటి రుగ్మతలు లేని సమాజాన్ని నిర్మిద్దాం అంటూ పల్లెపల్లెనా ఆయన వేసిన అడుగులు భవిష్యత్తు తరాలకు బంగారు వేసేలా వేనోళ్లా ప్రతిధ్వని స్తున్నాయి. అందుకే ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో గత 20ఏండ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోటీలో నిలవడ మే కాకుండా తన ప్యానెల్‌లో ఉన్న 15స్థానాలను ఏకపక్షం గా గెలువురుచి చూశారు. దాదాపు 15ఏండ్లుగా కన్స ల్టెన్సీ ఫీజు లేకుండా పేదలకు ఆయన అంది స్తున్న శ్రీరక్ష హాస్పిటల్ సేవలకు గాను ప్రజలు డా.జీవీని అక్కున చేర్చుకున్నారు. ఈక్రమంలోనే తాజా గా తెలంగాణ గవర్నర్ శివ్‌ప్రసాద్ శుక్లా చేతుల మీదు గా రాజ్‌భవన్ మురిసేలా గౌరవ సన్మానాన్ని పొందా రు. ఈ సందర్భంగా డా.జీవీకి ఖమ్మం జిల్లా ప్రజలు, ప్రముఖులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, వైద్య నిపుణులు, రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం అభినందనలు తెలిపింది.

డా.జీవీ సేవలను అభినందించిన గవర్నర్

ఖమ్మం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా డా. గోంగూర వెంకటేశ్వర్లు (డా.జీవీ) హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఇదే కార్యక్రమంలో కొల్లా రవీంద్ర తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డా. జీవీ చేపట్టిన వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లా అభినందించారు.ఈ వేడుకలో ఐఏఎస్ దానకిశోర్, పాల్గొన్నారు.

